క్లుప్తంగా

నేడు పెద్దవూరకు మంత్రుల రాక

పెద్దవూర : మండల కేంద్రంలో నిర్వహించనున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం మంత్రులు రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

టోల్ ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : మహిళల రక్షణ కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ రేఖల మమత సూచించారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలపై గృహహింస, పని చేసే చోట వేధింపులు, లైంగిక, వరకట్నపు వేధింపులకు పాల్పడితే వెంటనే 181 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ఆడపిల్లల అమ్మకం అక్రమ రవాణ నివారణ కోసం కూడా ఇదే నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. చైల్డ్ లైన్ హెల్ప్ కోసం 1098కుఫోన్ చేయాలని, బాలకార్మికులు, బాల్యవివాహాల నివారణకు ఐసీడీఎస్ ఎంతో ప్రయత్నిస్తుందన్నారు. అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ బడిబాట నిర్వహించడంతో 211 అంగన్‌వాడీ కేంద్రాల్లో 2862 మంది పిల్లలు నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ సమాశంలో పోషణ అభియాన్ బ్లాక్ కోర్డినేటర్ కవితలున్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా వెంకన్న


వెంకన్నను సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మాల మహానాడు తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షుడిగా మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన జంగాల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జంగాల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మమ్మ, రాష్ట్ర కార్యదర్శి జంగాల బిక్షం, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రవ్వ వెంకటేశ్వర్లు, పోతురాజు లింగయ్య, మీసాల సైదయ్య, జంగాల లచ్చయ్య, ప్రశాంత్, నరేంద్ర, నగేష్, అనిల్ పాల్గొన్నారు.

వెంకటయ్య మృతి బాధాకరం


నివాళులర్పిస్తున్న పల్లా నర్సింహరెడ్డి

కొండమల్లేపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ కొండమల్లేపల్లి మండల కౌన్సిల్ మెంబర్ కూరాకుల వెంకటయ్య మృతి బాధాకరమని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కూరాలకుల వెంకటయ్య గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఈ మేరకు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, పెరికటి శేఖరాచారి, కల్లు చరణ్‌రెడ్డి, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ బాక్స్ బహూకరణ


దాత అశోక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అశోక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత మిర్యాల అశోక్ సోమవారం సౌండ్ బాక్స్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రఘు, మల్లేష్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

- అరకొర వసతులతో కేంద్రాలు
- శిథిలావస్థలో మరికొన్ని భవనాలు
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు తప్పని ఇబ్బందులు


అడవిదేవులపల్లిలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ సెంటర్


జిలకరకుంట తండా ప్రాథమిక పాఠశాల వంటగదిలో అంగన్ వాడీ కేంద్రం

అడవిదేవులపల్లి : మాతా శిశుసంరక్షణలో భాగంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ఆరునెలల నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య నేర్పించాలన్న లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ అడవిదేవుపల్లిలో మండలంలోని పలు కేంద్రాల్లో సమస్యలు తిష్ట వేశాయి. కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలు కునారిల్లుతున్నాయి. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత భవనాల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

11కేంద్రాలు అద్దె భవనాల్లో..

అడవిదేవులపల్లి మండలంలో 32 అంగన్‌వాడీ కేంద్రాలుండగా ఉండగా వీటిలో 11 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఆరు నెలల నుంచి 3ఏళ్ల లోపు చిన్నారులు 530మంది ఉండగా, 3ఏళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 437మంది ఉందన్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు 118 మంది, బాలింతలు 77మంది సేవలు పొందుతున్నారు. సరైన వసతులు లేకపోవడంతో చిన్నారులు అవస్థలు పడుతున్నారు. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు పైకప్పుతో పాటు గోడలకు పెచ్చులు ఊడుతూ ప్రమాదకరంగా మారాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించే చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. అదే విధంగా మండలంలోని మండలంలోని జిలకరకుంటతండా గ్రామ పంచాయతీలోని హామ్‌తండాలో అంగన్‌వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాలలోని వంట గదిలో నిర్వహిస్తున్నారు. పంచాయతీకి భవనం లేకపోవడంతో అదే గదిలో ప్రభుత్వం ఆ వంట గదిలోనే వై-5కేబుల్‌ను ఏర్పాటు చేయడంతో అంగన్‌వాడీ పిల్లలు బయట వరండాలో విద్యను అభ్యసిస్తున్నారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలంటే స్థలాల కొరత ఉంది. ఒకవేళ నిధులు మంజూరైన స్థలాల కొరతతో భవనాల నిర్మాణం ఆగిపోయింది.

ప్రతిపాదనలు పంపిస్తాం



మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ భూమిని కేటాయిస్తే సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు ఉన్నత అధికారులకు నిధుల కోసం ప్రతిపాదన పంపింస్తాం. ఏమైన ప్రభుత్వ భూమి ఉంటే తమ ఆ భూమిని కేటాయిస్తే అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– నాగరాణి, ఐసీడీఎస్ సూపర్ వైజర్, అడవిదేవులపల్లి

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి, నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నీటి పన్ను రూ. 11 కోట్ల వరకు బకాయిలు ఉండగా ఈ నెల రోజుల్లో రూ.70లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏళ్ల తరబడి ఉన్న బకాయిదారులకు ముందస్తుగా నోటీసులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ భూములను 48 ప్రాంతాల్లో గుర్తించామన్నారు. 2025–26 సంవత్సరంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో మిర్యాలగూడ మున్సిపాలిటీలో టాప్ టెన్‌లో వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో వాకింగ్ ట్రాక్ నిర్మాణం త్వరలోనే చేపడుతామని, ప్రస్తుతం కలెక్టర్ నిధుల నుంచి రూ.25లక్షల విడుదలైనట్లు తెలిపారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ కోసం నర్సరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 300గజాల స్థలంలో ఎవరైనా ఇంటి నిర్మాణాన్ని చేపడితే తప్పని సరిగా ఇంకుడు గుంతలను తీసుకుంటేనే ఇంటి నిర్మాణానికి అనుమతులు ఎల్ఆర్ఎస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా 100 నుంచి 150 గజాల లోపు స్థలంలో నిర్మాణాన్ని చేపడితే తప్పని సరిగా ఇంకుడు గుంతలను తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని విధాలుగా సహకరించి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న పాల్గొన్నారు.

వైశ్య రాజకీయ రణభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ


హాలియాలో ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్యులు

హాలియా : హైదరాబాద్‌లో ఆగస్టు 3న వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరి సభ ప్రచార పోస్టర్‌ను సోమవారం ఆ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. హాలియా పట్టణంలో నిర్వహించిన రణభేరి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఆర్య వైశ్యులకు వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో తమకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ. 500 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వైశ్య వికాస సలహాదారు బక్క ఈశ్వరయ్య, వివిధ మండలాల అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్, అట్టెం రవీందర్, వీరమల్ల కృష్ణయ్య, తేలపోలు శ్రీను, మోహన్‌రావు, మార్కెట్ డైరెక్టర్ బెలిదె అశోక్, చీదళ్ల లింగయ్య, వెంపటి శ్రీనివాస్, తేలపోలు శేఖర్, రామోహన్, చాణిక్య మంచుకొండ ప్రభాకర్, వెంకట శ్రీనివాస్, చేపూరి కృష్ణయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, యాదయ్య, మారం రవీందర్, నియోజకవర్గ కన్వీనర్ తేలుకుంట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతచెట్టుతండా, వద్యతండా, జేత్యతండా, పూల్‌సింగ్‌తండాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామిలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పల్లా ప్రవీణ్‌రెడ్డి, దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, తులసిరాం, సత్యం, రమేష్, పురుషోత్తం, దేవేందర్ పాల్గొన్నారు.

నేటి నుంచి స్పాట్ అడ్మిషన్లు

దేవరకొండ : గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో 2025– 26 విద్యా సంవత్సరానికి మంగళవారం నుంచి ఈనెల 31 వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. అన్ని గ్రూపుల్లో మిగిలిన సీట్ల భర్తీకి కళాశాల ప్రాంగణంలో స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తయి అర్హత కలిగిన విద్యార్థినులు సంబంధిత సర్టిఫికెట్లు తీసుకొని ఈనెల 29 నుంచి 31 వరకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని కోరారు. గిరిజన విద్యార్థినులకు ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. విద్యార్థినులు దోస్త్ ఐడీతో పాటు ఐదు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, బోనఫైడ్, క్యాస్ట్, ఇన్‌కాం, ఆధార్‌కార్డు సర్టిఫికెట్లను వెంట తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థినులు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. వివరాలకు 9908330585, 8712774567 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కేజీబీవీలో ఇంటర్‌లో..

గుర్రంపోడు : మండలకేంద్రంలోని కేజీబీవీ ఇంటర్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్‌లో మిగిలి ఉన్న 35సీట్లకు ఈ నెల 30వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయశ్రీ తెలిపారు. ఇంజనీరింగ్‌లో ఉండే కంప్యూటర్ సైన్స్ ఇక్కడి కేజీబీవీ ఇంటర్‌లో ఉన్నందున తల్లిదండ్రులు గుర్తించి తమ ఆడపిల్లలను చేర్పించాలని కోరారు. హాస్టల్ వసతి, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు.

కాల్వ భూములను రికార్డుల నుంచి తొలగించాలి


సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న వస్కుల మట్టయ్య

మిర్యాలగూడ : మాడుగులపల్లి మండలం గజలాపురం గ్రామశివారులో రైల్వే, ఎస్ఎల్‌బీసీ కాల్వకు పోయిన భూములను రికార్డుల నుంచి వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ గజలాపురం గ్రామ శివారులోని సర్వే నెం.86, 92లలో వ్యవసాయ భూముల నుంచి రైల్వే శాఖ కొంత భూమి, ఎస్ఎల్‌బీసీ కాల్వకు కొంత భూమి తీసుకున్నారని ఈ భూములను మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయ అధికారులు రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. ఈ భూములకు ప్రభుత్వం నష్టపరిహారం కూడా చెల్లించిందని, పరిహారం తీసుకున్న వారు తిరిగి కొత్తగా భూములు అమ్ముకోవడానికి తహసీల్దార్ కార్యాలయం నుంచి పాస్‌బుక్ ఇచ్చి ఇదే కార్యాలయం నుంచి భూములను ఇతరులకు విక్రయించినట్లు తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపించారు. ఇదేంటని అధికారులను ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. దీంతో సర్వే నెం.86, 98లలో భూమిని కలిగిన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైల్వే, ఎస్ఎల్‌బీసీ కాల్వకు ప్రభుత్వం తీసుకున్న భూములను రికార్డుల నుంచి తొలగించాలని, భూములను అక్రమంగా అమ్ముకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మాడుగులపల్లి : మండలంలోని కన్నెకల్ గ్రామానికి చెందిన గంటికంపు యాదయ్యకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును అతడి భార్య లక్ష్మమ్మకు సోమవారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి అందజేశారు. యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదలు వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గజలాపురం మాజీ సర్పంచ్ చామంతి నర్సింహ, నాయకులు దుబ్బ శివాజి తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం నల్లగొండలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కర్తాల నాగయ్య, కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రూ.12లక్షల రుణ సాయం చేయాలని, గత ప్రభుత్వం దళితుల వద్ద నుంచి తీసుకున్న అసైన్డ్ భూములకు హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని కోరారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ.4వేలు పింఛన్ అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి సంబంధించి రూ.10లక్షలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారి లో రామాంజి సైదులు, కాశయ్య, యాదయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నూకల వేణుగోపాల్‌రెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని రాజీవ్‌గాంధీ స్టేడియంలో పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి మ్యాచ్ ఎస్‌పీఆర్ స్కూల్, కాకతీయ స్కూల్స్ మధ్య జరగగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అశోక్, రవి, ఆతీఫ్, మాయిద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న నాయకులు

హాలియా : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం అందిస్తుందని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఆదేశాలతో సోమవారం అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుకు ప్రొసీడింగ్ పత్రాలను వారు అందించి మాట్లాడారు. ఇల్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి, అలుగుల చిన వెంకట్‌రెడ్డి, అలుగుల రమణారెడ్డి, సజ్జల రఘుపతిరెడ్డి, కోట నాగిరెడ్డి, ఉడ్తూరి ప్రభాకర్‌రెడ్డి, కృష్ణామాచారి, నాగయ్య, బూడిద ఏసు, గార్లపాటి శేఖర్, గోవర్ధన్, కనకరాజు కొండలు, పంచాయతీ కార్యదర్శి రియాజ్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

హాలియా : ప్రజలు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ సూచించారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలు, శాంతి భద్రతల పరిరక్షణ, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని, తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతుల్లో బురిడి కొట్టిస్తున్నారని వారి బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయకుంటే ఉద్యమిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం

మిర్యాలగూడ టౌన్ : చేయూత పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమిస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.6వేలు, చేయూత పింఛన్‌దారులకు రూ.4016 ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం వివక్ష చూపుతుందన్నారు. తీవ్ర అంగవైకల్యం కలిగిన వికలాంగులకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నేత ఎండీ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఆగస్టు 1న మిర్యాలగూడ బైపాస్ రోడ్డులోని శ్రీ ఫంక్షన్‌హాల్‌లో చేయూత పింఛన్‌దారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు పెరిక శ్రీనివాస్, చైతన్యరెడ్డి, కొమ్ము హరికుమార్, చిలుముల జలేందర్, సైదులు, మధన్‌నాయక్, సుధాకర్, శ్రీను, విజయ్, మధు, సుధాకర్, ఖాసీం, మాధవరెడ్డి, నర్సింహ్మ, శ్రీనివాస్, రాజయ్య, సురేష్, సైదులు, శ్రీకాంత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నకిలీ ఓట్లను తొలగించాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ : నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఓటరుగా నమోదుచేసుకున్న వారిని గుర్తించి వెంటనే జాబితా నుంచి తొలగించాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం దామరచర్ల తహసీల్దార్ కార్యాలంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అధికారులు ఓటరు లిస్టును క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లను తొలగించాలని కోరారు. దామరచర్ల మండలంలోని ఆంధ్రా ఓటర్లు దామరచర్లలో, మిర్యాలగూడలో ప్రభావం చూపిస్తున్నారన్నారు. ఆంధ్రాకు సరిహద్దు కావడంతో జీవనోపాధి నిమిత్తం వచ్చి ఆంధ్ర వారు కొందరి నాయకుల ద్వారా నకిలీ సర్టిఫికెట్ల ద్వారా ఓటరుగా నమోదు చేయించుకున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్ముల కోటయ్య, లక్ష్మయ్య, రాములు, పోలేపల్లి సులేమాన్, దర్శనం వినయ్, ధనుర్, మల్లమ్మ, సైదానాయక్, లక్ష్మారెడ్డి, రమేష్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని అభ్యాస్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, డైరక్టర్ పుష్పలతలు తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన పోటీల్లో అండర్ 14 విభాగంలో పాఠశాలకు చెందిన వి.బాలాజి ద్వితీయ స్థానం సాధించగా అండర్ 20 కేటగిరిలో 100 మీటర్ల అథ్లెటిక్స్‌లో ఎస్. శశిందర్ ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధన్యమిచ్చి విద్యార్థులను జిల్లా స్థాయిలో సత్తా చాటేలా తమ పీఈటీలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వీరిద్దరు త్వరలో వరంగల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ లు సతీష్, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లు సీఎంఆర్ త్వరగా పూర్తి చేయాలి



మిల్లులో రికార్డులను తనిఖీ చేస్తున్న రఘునందన్

చింతపల్లి : సీఎంఆర్‌ను త్వరగా పూర్తిచేయాలని సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మంచన రఘునందన్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని నసర్లపల్లి రైస్ మిల్లును ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. మిల్లులు తమ సామర్థ్యం మేరకు మిల్లింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు రైసు మిల్లును తనిఖీ చేసినట్లు తెలిపారు. మిల్లులో ఉన్న ధాన్యాన్ని, రికార్డులను పరిశీలించారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు


మైనర్లకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ బాలకృష్ణ

డిండి : మైనర్లు వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ.బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో పలు వాహనాలను నడుపుతున్న మైనర్లను పట్టుకొని స్థానిక స్టేషన్‌లో వారితో పాటు తల్లిదండ్రులకు ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా తల్లిదండ్రులే చూసుకోవాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామగిరి(నల్లగొండ): క్రెడె ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నట్లు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జిల్లా ఛాంబర్ చైర్మన్ బండారు ప్రసాద్ అన్నారు. సోమవారం కన్ఫడరేషన్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(క్రెడె) జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ క్రెడె జిల్లా భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం క్రెడె నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా బండారు ప్రసాద్, అధ్యక్షుడిగా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎలక్టెడ్ ప్రెసిడెంట్‌గా ఆమంచి రాజలింగం, జనరల్ సెక్రటరీగా నాంపల్లి మనోహర్, కోశాధికారిగా దూదిపాల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎదుర్ల శ్రీధర్‌రెడ్డి, సముద్రాల శ్రీనివాసరావు, ఆవుల శ్రీను, మందడి వెంకట్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా గుండబోయిన వెంకన్న, బొడ్డుపల్లి సతీష్, పథ్విరాజ్, రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంగాల అనిల్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.